నేడే గ్రూప్-1 పరీక్ష

- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- ఉదయం 10 గంటలకు గేట్ల మూసివేత
- నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

హనుమకొండ, జూన్ 8 : గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. జిల్లా కేంద్రంలో మొత్తం 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షకు 22,665 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఉదయం 9గంటల నుంచి అనుమతిస్తారు. 10గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేస్తారు. ఒక సెకన్ ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించరు. ఒంటి గంట తర్వాత మాత్రమే అభ్యర్థులను బయటకు వెళ్లేందుకు అనుమతి ఇస్తారు. పరీక్ష ప్రశాంత వాతావరణం నిర్వహించేందుకు కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్ష కేంద్రానికి సమీపంలో ఉంటే జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రతి సెంటర్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌ను నియమించినట్లు అధికారులు తెలిపారు.

వరంగల్ జిల్లాలో పరీక్ష రాయనున్న 9092 మంది

ఖిలావరంగల్ : నేడు జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి 9092 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్లు పేర్కొన్నారు. 17 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించామన్నారు. అలాగే, 17 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 25 మంది పర్యవేక్షకులు, ఐదుగురు రూట్ ఆఫీసర్లను నియమించినట్లు వెల్లడించారు. ఉదయం 9 నుంచి అభ్యర్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారని తెలిపారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లను మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని తెలిపారు. అభ్యర్థులు హాలు టికెట్‌లో ఉన్న నిబంధనలు విధిగా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఒక కలర్ ఫొటో, ఒరిజినల్ ఆధార్, ఓటరు గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని సూచించారు. హాల్ టికెట్‌పై ఫొటో సరిగా కనిపించకపోతే మూడు కలర్ ఫొటోలు తీసుకొని హాల్ టికెట్‌పై గెజిటెడ్ సంతకం చేయించి తీసుకురావాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమన్నారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి రావాలని కోరారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎవరినీ పరీక్ష హాల్‌లో నుంచి బయటకు పంపించబోమని స్పష్టం చేశారు. ఎగ్జామ్ సెంటర్ల వద్ద ఉదయం 6 నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

నర్సంపేట రూరల్: మాదన్నపేట పెద్ద చెరువులో చేపలు పడుతున్న మత్స్యకారులు

మృగశిర సందడి

హనుమాన్‌నగర్‌లో చేపలు విక్రయిస్తున్న మహిళ

నర్సంపేటరూరల్/కాజీపేట, జూన్ 8: మృగశిర కార్తె సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాలో చేపల సందడి నెలకొంది. మార్కెట్లలో, చెరువుల వద్ద పెద్ద ఎత్తున చేపలు విక్రయించారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామశివారులోని మాదన్నపేట పెద్ద చెరువు, కమ్మపల్లి, గురిజాల, ముగ్దంపురం, రాజుపేట, రంగన్నకుంటలో మత్స్యకారులు పెద్ద ఎత్తున చేపలు పట్టారు. తెల్లవారుజాము నుంచే ప్రజలు ఆయా చెరువుల వద్దకు వెళ్లి చేపలు కొనుగోలు చేశారు. డిమాండ్‌ను బట్టి మత్స్యకారులు, వ్యాపారులు చేపలను ఎక్కువ ధరకు విక్రయించారు. అలాగే, కాజీపేటలోని డీజిల్‌కాలనీ, బాపూజీనగర్, కూరగాయల మార్కెట్, సోమిడి రోడ్డు, ఫాతిమానగర్ చౌరస్తా ప్రాంతాల్లో మృగశిర కార్తె సందర్భంగా చేపల వ్యాపారులు టెంట్లు వేసుకుని అమ్మకాలు జోరుగా సాగించారు.

కాజీపేటలో చేపలు కొనుగోలు చేయడానికి బారులుతీరిన జనం

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

ఆత్మకూరు, జూన్ 8 : నీరుకుళ్ల గ్రామానికి చెందిన బిట్ల ప్రేమ్‌చందర్(45) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు. ప్రేమ్ చందర్ గడ్డి మందు కొట్టేందుకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. బావిలో నీళ్లు తోడుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయ బావిలో పడ్డాడు. ఈత రాకపోవడంతో అందులో మునిగి మృతిచెందాడు. ప్రేమ్‌చందర్ భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరు..

హసన్‌పర్తి, జూన్ 8: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు సీఐ సురేశ్ తెలిపారు. సిద్దాపూర్ గ్రామానికి చెందిన చిల్లు రాజేందర్ తన కుమారుడు తిరుపతి(30)తో కలిసి శుక్రవారం ఉదయం తమ వ్యవసాయ పొలంలో ఉన్న గడ్డిని కాల్చివేసేందుకు నిప్పుపెట్టారు. మంటలు గాలికి చెలరేగి తిరుపతి వేసుకున్న దుస్తులకు అంటుకున్నాయి. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే రాజేందర్ మంటలను ఆర్పివేసి తిరుపతిని ఎంజీఎం దవాఖానకు తరలించాడు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతి అదృశ్యం

ఖిలావరంగల్, జూన్ 8: రంగశాయిపేటలో యువతి అదృశ్యమైనట్లు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు. వర్ధన్నపేట మండలం ఇల్లందకు చెందిన వర్ష(17) ఈ నెల 5న రంగశాయిపేటలోని తన సోదరి ఇంటికి వచ్చింది. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె సోదరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

లోక్ అదాలత్‌లో 6,971 కేసులు పరిష్కారం

వరంగల్ లీగల్, జూన్ 8 : జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు నిర్మలా గీతాంబ, అపర్ణాదేవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీపడదగు కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. స్నేహపూరితంగా ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొందాలని సూచించారు. కాగా, లోక్ అదాలత్‌లో వరంగల్ జిల్లాలో 2,953 పెండింగ్ కేసులను, హనుమకొండ జిల్లాలో 4,018 పెండింగ్ కేసులను పరిష్కరించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ పాల్గొన్నారు.

నర్సంపేటలో..

నర్సంపేట : లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని నర్సంపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శిరీష కోరారు.

నర్సంపేట : లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న జడ్జి

నర్సంపేట కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 575 కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, ఉపాధ్యక్షుడు చిలువేరు కిరణ్, సభ్యులు మోటూరు రవి, టాకూర్ సునీత పాల్గొన్నారు.

నాలాలో మంచినీటి పైపులైన్!

- సాఫీగా వెళ్లని మురుగునీరు
- ముంపునకు గురవుతున్న కాలనీలు

సాకరాశికుంట నాలా మధ్యలో ఉన్న పైపులైన్

కరీమాబాద్, జూన్ 8: అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని ప్రధానమైనది సాకరాశికుంట నాలాలో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖిలావరంగల్‌తోపాటు రంగశాయిపేట ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు నాగేంద్రనగర్ మీదుగా జన్మభూమి జంక్షన్ ద్వారా సాకారాశికుంట నాలాలో ప్రవహిస్తుంది. అయితే, నాలా మధ్యలో తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయడం వల్ల చెత్తాచెదారంతో నిండి ఏటా వర్షాకాలంలో నీరు సరిగా వెళ్లక సాకరాశికుంట, లక్ష్మీనగర్, ఏకశిలానగర్ ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. నాలాలో అడ్డుగా ఏర్పాటు చేసిన పైపులైన్‌ను తొలగించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఈసెట్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూన్ 8 : ఈసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులు ధ్రువీకరణ పత్రాల పరిశీలన కోసం ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, పరిశీలన ఈ నెల 10 నుంచి 12 వరకు జరుగుతుందని వరంగల్ జిల్లా హెల్ప్‌లైన్ సెంటర్ క్యాంపు ఆఫీసర్ బైరి ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకొన్న సమయానికి 30 నిమిషాల ముందు కౌన్సెలింగ్ కేంద్రం వద్ద రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఈసెట్ హాల్‌టికెట్, ర్యాంకు కార్డు, ఆధార్‌కార్డు తీసుకొని రావాలన్నారు. ఈ నెల 10 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చన్నారు. వీరికి ఈ నెల 18వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, 21వ తేదీ వరకు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లోనే సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందన్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
Crl.P. No. 2069 of 2019
Between:-
1). Gurram Malla Reddy S/o. Linga Reddy, Age: 75 years, Occ: Business, R/o. H.No.8-4-266, Ganesh Nagar, Karimnagar Proper and District.
2). Sriman Vamshidhar Reddy (Gurram Sriman Reddy) S/o. Gurram Malla Reddy, Age: 49 years, Occ: Business, R/o. H.No.8-4-266, Ganesh Nagar, Karimnagar Proper and District.
...Petitioners/Accused No's. 1 and 2.
AND
1). The State of Telangana, through SHO PS Mulugu, Warangal District, represented by Public Prosecutor, High Court at Hyderabad.
...Respondent.
2). Laxmi Ganapati Minerals and Mines, represented by its Managing Partner, Arukonda Shyam Kumar S/o. Late Kumar, Age: 60 Years, Occ: Business, R/o. H.No. 6-8-54, Raganna Dharwaza, Warangal.
Respondent/De-fact Complainant.
Take notice that, my clients Sri 1). Gurram Malla Reddy S/o. Linga Reddy and another, filed a Quash Petition in Crl. P. No. 2069 of 2019, before Hon'ble High Court at Hyderabad with a prayer to quash the Charge Sheet in C.C. No. 48 of 2018, on the file of Hon'ble Judicial First Class Magistrate at Mulugu, the Hon'ble High court ordered notice for your appearance either in person or through counsel, on or before 28-06- 2024, otherwise the case will be decided in accordance with Law, hence this notice.
"As per Hon'ble High Court Order"
SD/- K.VENUMADHAV
Advocate, High court for the state of Telangana at Hyderabad
R/O.H.NO.11-9-209, ANASUYA NILAYAM, ROAD NO.2-B, LAXMINAGAR COLONY, KOTHAPET, HYDERABAD-035, Cell : 9848111310,040-24140312

ఇంటింటా 'బడిబాట'

- జోరుగా కొనసాగుతున్న కార్యక్రమం
- ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట : బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

గీసుగొండ : నందనాయక్‌తండాలో..

నర్సంపేటరూరల్/గిర్మాజీపేట/నర్సంపేట, జూన్ 8 : బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరిస్తూ తల్లిదండ్రులకు సర్కారు విద్యపై అవగాహన కల్పిస్తున్నారు. శనివారం నర్సంపేట మండలంలోని ముగ్దంపురం, భాంజీపేట, రాజేశ్వర్‌రావుపల్లి, దాసరిపల్లిలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే, నగరంలోని గిర్మాజీపేట, ఎల్‌వీఆర్‌నగర్, గోవిందరాజులగుట్ట, స్టేషన్‌రోడ్‌లో కృష్ణాకాలనీ హైస్కూల్ హెచ్‌ఎం గంప అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. నర్సంపేట పట్టణంలో నిర్వహించిన బడిబాటలో మండల మానిటరింగ్ అధికారి కొర్ర సారయ్య పాల్గొని మాట్లాడారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పిల్లలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, అనిత, శైలజ, భాస్కర్ పాల్గొన్నారు.

జోరుగా బడిబాట

కాజీపేట/గీసుగొండ/శాయంపేట : పట్టణంలోని సోమిడి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్ల సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగారు. పిల్లలను ప్రభుత్వ స్కూళ్లల్లో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు రాములు, సదానందం, కర్ణాకర్, గణపతి పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని కొమ్మాల ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం విశ్వేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు కొమ్మాల, విశ్వనాథపురం, నందనాయక్ తండాలో బడిబాట నిర్వహించారు. అలాగే, శాయంపేట మండలంలో బడిబాట జోరుగా కొనసాగుతోంది.

గిర్మాజీపేట: కరపత్రాలతో ప్రచారం చేస్తున్న కృష్ణాకాలనీ హైస్కూల్ హెచ్‌ఎం అశోక్‌కుమార్

నర్సంపేటరూరల్: ముగ్దంపురంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కాజీపేట : ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.
NTW-318919
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953
HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
JANGAON - 9182777565

కుంగుతున్న వంతెన ర్యాంపు

- బీమ్‌కు పగుళ్లు..
- ప్రయాణికుల ఆందోళన


చలివాగుపై నిర్మించిన కొప్పుల బ్రిడ్జి, (ఇన్‌సెట్‌లో) కుంగిన ప్రాంతంపై పైన పగిలిన బీం

శాయంపేట, జూన్ 8 : మండలంలోని కొప్పుల శివారులో చలివాగుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారుతున్నది. రూ.7కోట్లతో నిర్మించిన వంతెనను కొన్ని నెలల క్రితమే ప్రారంభించారు. అయితే బ్రిడ్జి ర్యాంపు రెండు వైపుల కుంగింది. జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు మత్తడి నీళ్లు కొప్పుల కాజ్‌వేపై నుంచి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయేవి. సుమారు ముప్పయ్ ఏండ్లుగా ప్రజలు వానాకాలం వచ్చిందంటే వరద పోటెత్తి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడేది. ఈ క్రమంలో రూ.7కోట్లతో బ్రిడ్జి నిర్మించారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే చలివాగు వైపు ఉన్న మట్టి ర్యాంపు కొన్ని ఇంచుల మేరకు కుంగిపోయినట్లు గుర్తించారు. రోజురోజుకు కుంగిపోతుండటంతో చలివాగు వరదకు ర్యాంపు ఉంటుందా? ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ర్యాంపు కుంగడంతో పైన నిర్మించిన సిమెంట్ బీమ్‌కు సైతం పగుళ్లు వచ్చాయి. కాంట్రాక్టర్ నాసిరకంగా పనులను చేశారని, దాంతో ర్యాంపు రెండువైపులా కుంగిపోతున్నదని ప్రజలు చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరంగల్ కలెక్టర్, డీఆర్డీవోకు ప్రశంసలు

ఖిలావరంగల్, జూన్ 8 : నిర్దేశించిన గడువులోపే ప్రభుత్వ విద్యా సంస్థలకు సమాఖ్య మహిళలతో స్కూల్ యూనిఫాం కుట్టించి, అందజేసి జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచిన కలెక్టర్ పీ ప్రావీణ్య, డీఆర్డీవో కౌసల్యదేవికి పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా వాట్సాప్‌లో అభినందనలు తెలిపారు. గత నెల 15న విద్యాశాఖ అధికారుల నుంచి యూనిఫాం క్లాత్ తీసుకొని జూన్ 7లోగా జిల్లావ్యాప్తంగా ఉన్న 38,020 మంది విద్యార్థుల యూనిఫాంను తయారు చేయించినట్లు డీఆర్డీవో తెలిపారు. కేవలం 21 రోజుల్లోనే ఎంఈవోలకు యూనిఫాం అప్పగించామన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో విద్యార్థి ప్రతిభ

మౌటం సంగీతను అభినందిస్తున్న ఎంఈవో రాంకిషన్‌రాజు

కమలాపూర్, జూన్ 8 : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మౌటం సంగీత రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండు మెడల్స్ సాధించింది. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో 6,7వ తేదీల్లో జరిగిన జావెలిన్ త్రోలో సంగీత సిల్వర్ మెడల్, డిస్కస్ త్రోలో కాంస్య పతకం సాధించింది. కాగా, సంగీతను ఎంఈవో రాంకిషన్‌రాజు, ఉపాధ్యాయులు రంగనాథ్, అబ్దుల్లా, సంజీవరెడ్డి, రమేశ్, చంద్రమోహన్‌రెడ్డి, నీలాదేవి, అలీ, వాసు అభినందించారు.

'రసాయన శాస్త్రంపై ఆసక్తి పరిశోధనకు నాంది'

హనుమకొండ చౌరస్తా, జూన్ 8 : రసాయన శాస్త్రంపై ఆసక్తి పరిశోధనకు నాంది అని కేయూ రసాయనశాస్త్ర విభాగ ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి అన్నారు. రసాయన శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులకు 3 వారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇస్తున్నారు. ప్రస్తుతం బోధన, ప్రయోగ పద్ధతిలో విస్తృత మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. విభాగాధిపతి సవితాజ్యోత్స్న పాల్గొన్నారు.

కేయూ పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

హనుమకొండ చౌరస్తా, జూన్ 8 : కేయూ పరిధిలో ఈ నెల 11 నుంచి ప్రారంభం కావాల్సిన పీజీ రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి బీఎస్ఎల్ సౌజన్య తెలిపారు. తిరిగి ఈ పరీక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలుపుతామని, విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం గ్రహించాలన్నారు.

వెయ్యి మందికి చేప మందు పంపిణీ

చేప మందు పంపిణీ చేస్తున్న జ్ఞానేశ్వర్

గిర్మాజీపేట, జూన్ 8: మృగశిర కార్తె సందర్భంగా శనివారం రామన్నపేట బట్టలబజార్‌లో దేవరకొండ చంద్రమౌళి అండ్ సన్ ఆయుర్వేదిక్ స్టోర్ ప్రొప్రైటర్ దేవరకొండ జ్ఞానేశ్వర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు వెయ్యి మందికి ఉచితంగా చేపమందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా ఉబ్బసం వ్యాధి నివారణకై నగర ప్రజలకు ఉచితంగా చేపమందును అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు దేవరకొండ ధన్వంతరి, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రామా శ్రీనివాస్‌కు నివాళి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

గిర్మాజీపేట, జూన్ 8: మోక్షా రామం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామా శ్రీనివాస్ జయంతిని శనివారం రామన్నపేటలో కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగర ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నగరానికి తాగునీరు 'బీఆర్ భగవాన్‌దాస్' పోరాట ఫలితమే

నివాళులర్పిస్తున్న కడియం శ్రీహరి

హనుమకొండ చౌరస్తా, జూన్ 8 : వరంగల్‌కు తాగునీరు వచ్చాయంటే బీఆర్ భగవాన్‌దాస్ పోరాట ఫలితమేనని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు, కార్మిక నేత బీఆర్ భగవాన్‌దాస్ 94వ జయంతి వేడుకలు శనివారం హనుమకొండలో ఘనంగా జరిగాయి. అశోక జంక్షన్‌లోని భగవాన్‌దాస్ విగ్రహానికి కడియం, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, రవీందర్, జోరిక రమేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాకతీయ కెనాల్ ద్వారా వరంగల్‌కు తాగు నీరు అందించడంలో భగవాన్ దాస్ కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. సీపీఐ నేత తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'బీజేపీ కుట్రలు ఫలించలేదు'

ఖిలావరంగల్, జూన్ 8: పార్లమెంటరీ వ్యవస్థను రద్దు చేసి అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థను తీసుకురావడానికి బీజేపీ చేసిన కుట్రలు ఫలించలేదని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు అన్నారు. శనివారం విద్యానగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు మోదీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచిపెట్టిందని ఆరోపించారు. పీడిత ప్రజల శ్రమను దోచుకుందన్నారు. దీంతో గత ఎన్నికల్లో మోదీ నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరించారని విమర్శించారు. సమావేశంలో నాయకులు బండి కోటేశ్వరావు, ఎలకంటి రాజేందర్, గట్టు కృష్ణ, రంజిత్, ఇనుముల కృష్ణ పాల్గొన్నారు.

రామోజీరావుకు సంతాపం

హనుమకొండ చౌరస్తా, జూన్ 8 : అనారోగ్యంతో మృతి చెందిన ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ సంతాపం వ్యక్తం చేశారు. అక్షర యోధుడు మరణించడం బాధాకరమని, లక్షలాది మందికి తన సంస్థల ద్వారా ఉద్యోగాలను కల్పించిన ఆయన మృతి రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని అన్నారు.

85 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హసన్‌పర్తి, జూన్ 8: మండలంలోని వంగపహాడ్ నుంచి నడికూడ మండలం చర్లపల్లికి చెందిన బండి కుమార్(43) 85 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా శనివారం పోలీసులు పట్టుకున్నారు. వంగపహాడ్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కుమార్ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించాడు. వెంటనే అతడిని పట్టుకొని వి